పత్రికాప్రకటన కాకినాడ, 15.12.2017

బీచ్ ఫెస్టివల్ పనులు వేగవంతం చేయాలి.

ప్రముఖులు/ అత్యవసర సర్వీసుల కోసం గ్రీన్ ఛానల్

బీచ్ పెస్టివల్ పై ప్రత్యేక వెబ్ సైట్

- - జాయింట్ కలెక్టల్ మల్లిఖార్జున.

ఈ నెల 19 నుండి 21 వరకు కాకినాడ యన్.టి.ఆర్ బీచ్‌లో జరగనున్న కాకినాడ బీచ్ ఫెస్టివల్ పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు . కాకినాడ యన్.టి.ఆర్. బీచ్ వద్ద ఉన్న హరిత రిసార్స్‌లో శుక్రవారం జె.సి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ బీచ్ ఫెస్టివల్‌కు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రముఖులు మరియు అత్యవసర పనులకు అంతరాయం లేకుండా ప్రత్యేక గ్రీన్ ఛానల్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసు, నగర కమీషనర్, ఇతర శాఖల అధికారులతో జె.సి చర్చించారు. బీచ్ ఫెస్టివల్‌లో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. దీనిలో భాగంగా ప్రత్యామ్నాయ రహదారులను కూడా పరిశీలన చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణంలో భాగంగా 8చోట్ల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ ఫెస్టివల్‌లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసే రోడ్డును 30 నుండి 60 అడుగులకు విస్తరించినట్లు జె.సి. తెలిపారు. దీని ద్వారా ప్రజలు ఎగ్జిబిషన్స్ తిలకించడం కోసం ఉపయోగపడుతుందన్నారు. కాకినాడ బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలపై ప్రత్యేక వెబ్ సైట్ ను కూడా రూపొందించామని, ఈ వెబ్ సైట్ ను ప్రజలలో ప్రచారం చేయాలని పర్యాటక శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా బీచ్ క్రీడల నిర్వహణ, ఫుడ్ కేంద్రాలు, ఎగ్జిభిషన్ పనులు వేగవంతం చేయాలని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. బీచ్ ఫెస్టివల్ జరిగే ప్రాంతంలో ఇప్పటికే 30 మంది పనివారితో శానిటేషన్ పనులు చేపడుతున్నట్లు డి.పి.ఓ.కుమార్ జె.సి కి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ లో భాగంగా కడియం నర్సరీల ప్రదర్శన, ఎక్వారియం, డాగ్ షో వంటి పనులను జె.సి సమీక్షించారు. బీచ్‌లో వివిధ ప్రాంతాలలో జరిగే ప్రదర్శనల వివరాలు తెలియచేస్తూ ప్రత్యేక చర్యలు మరియు నగరంలో విద్యుద్ధీకరణ పనులు చేపట్టాలని కాకినాడ మున్సిపల్ కమీషనర్ కు జె.సి. సూచించారు.

ఈ సమావేశంలో రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ సాయి కాంత్ వర్మ, డి.ఆర్.ఓ నాగేశ్వరరావు, కాకినాడఆర్.డి.ఓ ఎల్. రఘుబాబు, పర్యాటక శాఖ ఆర్.డి భీమశంకరం, కాకినాడ మున్సిపల్ కమీషనర్ శివపార్వతి, ట్రాఫిక్ డి.యస్.పి సత్యనారాయణ, కాకినాడ డి.యస్.పి రవివర్మ, డి.యస్.ఓ సయ్యాద్ సాహెచ్, సమాచార శాఖ డి.డి యం.ఫ్రాన్సిస్, సాంఘీక సంక్షేమ శాఖ డి.డి యమ్.యస్. శోభరాణి, కాకినాడ రూరల్ తహస్దిదార్ సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచా శాఖచే జారీ)